సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

- ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- పోలీస్ అకాడమీలో ప్రీ ప్రమోషనల్ శిక్షణ ప్రారంభం

శిక్షణలో మాట్లాడుతున్న ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): పోలీసు సిబ్బంది ఆర్థిక ప్రణాళికలతో ముందుకు సాగాలని ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు. రాజా బహద్దూర్ వెంకట రామారెడ్డి (ఆర్బీవీఆర్ఆర్) తెలంగాణ పోలీస్ అకాడమీ (టీజీపీఏ)లో మంగళవారం ప్రీ ప్రమోషనల్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే డబ్బులను మంచి రాబడి వచ్చే రంగాల్లో పెట్టుబడి పెట్టాలని సూచించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఆర్బీవీఆర్ఆర్, టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిస్త్ మాట్లాడుతూ.. ఫిర్యాదుదారులు, బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని తెలిపారు.

‘ఇందిరమ్మ’ గైడ్‌లైన్స్‌పై కాలయాపన

- నగరాలు, పట్టణాల్లో లక్షల దరఖాస్తులు పెండింగ్
- సొంత జాగాలు లేనివారు 90% పైనే

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): గ్రేటర్ హైదరాబాద్ సహా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం ఇంతవరకు జారీ చేయలేదు. ఒక్కో నియోజకవర్గంలో 3,500 చొప్పున ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వానికి గ్రేటర్ హైదరాబాద్‌లోని 25 నియోజకవర్గాలతో పాటు గ్రేటర్ వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్ తదితర జిల్లాల్లోని 40 అర్బన్ నియోజకవర్గాల్లో పేదల నుంచి దాదాపు 82 లక్షల దరఖాస్తులు వచ్చాయి. మార్గదర్శకాలు లేకపోవడంతో వాటిని పెండింగ్‌లో పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. తొలి దశలో జాగా ఉన్న వారికే ఇల్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో పట్టణ ప్రాంతాల్లోని పేదలు ఇంటిని పొందే అర్హత కోల్పోతున్నారు. మురికివాడల్లో నివసిస్తున్న పేదల్లో ఎక్కువ శాతం మందికి సొంత జాగాలు లేవు. వారంతా అనాదిగా ప్రభుత్వ భూముల్లోనే గుడిసెలు, కచ్చా ఇండ్లు నిర్మించుకొని కాలం వెళ్లదీస్తున్నారు. చాలా కాలం నుంచి వారు అక్కడే ఉంటుండడంతో కరెంట్, నల్లా కనెక్షన్లు మంజూరయ్యాయి. కానీ, ఇండ్ల పట్టాలు గానీ, ఆయా జాగాలపై యాజమాన్య హక్కులు సూచించే ధ్రువపత్రాలు గానీ లేవు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దాదాపు 10 లక్షల మందిలో 90% మందికి సొంత జాగాలు లేవు. వరంగల్, కరీంనగర్, ఖమ్మం తదితర పట్టణాల్లో సైతం ఇంచుమించు ఇదే పరిస్థితి ఉన్నది. దీంతో వారంతా ఇందిరమ్మ ఇల్లు పొందే అర్హత కోల్పోయినట్టే.

పట్టణాల్లో రెండు విధాలుగా ఇండ్ల నిర్మాణం

ప్రభుత్వ జాగాల్లో అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇవ్వ డం ఒక విధానమైతే, ప్రస్తుతం నివసిస్తున్న ప్రదేశం నుంచి పేదలను ఖాళీ చేయించి అదేచోట అపార్ట్‌మెంటు నిర్మించి అందరికీ కేటాయించడం మరో విధానం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం జియాగూడ, సికింద్రాబాద్ ప్రాంతాల్లో ఈ విధంగానే అపార్ట్‌మెంట్లు నిర్మించి లబ్ధిదారులకు అందించింది. ఇతర మురికివాడల్లో నివసిస్తున్నవారికి ప్రభు త్వ జాగాలు ఉన్నచోట డబుల్ బెడ్రూ మ్ ఇండ్లను నిర్మించి ఇచ్చింది. ఇలా గ్రేటర్ హైదరాబాద్‌లోని లక్ష పేద కుటుంబాలకు ఇండ్లను సమకూర్చింది. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జాగాలు లేవనే కారణంతో పట్టణ పేదలకు ఇండ్లను మంజూరు చేయకుండా, కాలయాపన చేయడం విమర్శలకు తావిస్తున్నది.

స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు 30 వేలు లంచం

ధారూరు, ఫిబ్రవరి 11 : లంచం తీసుకుంటూ వికారాబాద్ జిల్లా ధారూరు ఎస్సై మంగళవారం ఏసీబీకి చిక్కాడు. ధారూరు మండలం నాగసముందర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు ఎస్సై వేణుగోపాల్‌గౌడ్ తన ప్రైవేటు డ్రైవర్ బీరప్ప ద్వారా రూ.30 వేలు లంచం డిమాండ్ చేశాడు. బాధితుడు మంగళవారం రూ.30 వేలు లంచం ఇవ్వగా ఏసీబీ అధికారులు ఎస్సైని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

పరీక్షల తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): ఇంటర్, టెన్త్ పరీక్షలు ముగిసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని సర్పంచుల సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్‌తో కలిసి ఎలక్షన్ కమిషన్ సంయుక్త కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.

కుప్పకూలిన నిర్మాణరంగం

మొదటిపేజీ తరువాయి...

అధికారిక లెక్కలను పరిశీలించినా నిర్మాణరంగం క్రమంగా కుదేలవుతున్నదనే సంకేతాలు స్పష్టమవుతున్నాయి. రియల్‌ఎస్టేట్, నిర్మాణ రంగాలంటేనే శివారు ప్రాంతాలు. అలాంటిది రెండేండ్లతో పోలిస్తే చుట్టూ మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో నిర్మాణ అనుమతుల్లో భారీ తగ్గుదల నమోదుకావడం క్షేత్రస్థాయి పరిస్థితికి అద్దం పడుతున్నది. 2019లో ఈ రెండు రంగాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఆ తర్వాత అనూహ్యంగా కొవిడ్‌తో లావాదేవీలు, క్రయవిక్రయాలు కాస్త మందగించాయే కానీ భారీ తగ్గుదల నమోదు కాలేదు. అందుకే కొవిడ్ సమయంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్మాణ రంగానికి లాక్‌డౌన్ నుంచి మినహాయింపు ఇవ్వాల్సి వచ్చింది. కొవిడ్ అనేది రెండు రంగాలకు ఒక స్పీడ్ బ్రేకర్‌గా మాత్రమే మారింది. కానీ, దూకుడును తగ్గించలేకపోయింది. నగరం చుట్టూ ఉన్న స్థానిక సంస్థల పరిధిలో 2021, 2022 సంవత్సరాల్లో అనుమతుల సంఖ్యను చూస్తే ఇదే విషయం అర్థమవుతుంది. ప్రధానంగా 2021 నుంచి 2022కు అనుమతులు 22% మేర పెరిగాయి.

పడిపోతున్న అనుమతులు

రాష్ట్రంలో 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 2024 ఆదిలో రియల్ ఎస్టేట్-నిర్మాణ రంగాల్లో కొంత మేర స్తబ్ధత నెలకొన్నా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మార్కెట్ ఇలాగే ఉంటుందని నిపుణులు సైతం అనుకున్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత హైదరాబాద్ రియల్‌ఎస్టేట్ నిర్మాణ రంగాలు ఊపందుకుంటాయని చెప్పారు. హైడ్రా దూకుడుగా నిర్మాణాల కూల్చివేత చేపట్టడంతో రేపో మాపో కోలుకుంటుందనుకున్న రియల్ ఎస్టేట్-నిర్మాణ రంగాల్లో అదే స్తబ్ధత కొనసాగడంతోపాటు తగ్గుదల మొదలైంది. 2023తో పోలిస్తే 2024లో 16 స్థానిక సంస్థల పరిధిలో అనుమతులు ఏకంగా 36% తగ్గాయంటే పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. దాని ఫలితంగానే రియల్టర్లు, బిల్డర్లు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. దాని పర్యవసానంగానే నిర్మాణ రంగంలో ఆత్మహత్యలు చోటుచేసుకోవడం దురదృష్టకరం.

మున్సిపాలిటీ	2022	2023	2024
ఆదిభట్ల	141	192	294
ఆమనగల్	68	70	65
బడంగ్‌పేట్	3,335	3,605	1,320
బండ్లగూడ జాగీర్	1,248	1,321	1,147
ఇబ్రహీంపట్నం	240	166	110
జల్‌పల్లి	97	166	116
కొత్తూరు	34	31	24
మణికొండ	86	843	263
మీర్‌పేట్	1,119	358	388
నార్సింగి	152	186	193
పెద్ద అంబర్‌పేట్	245	,097	790
షాద్‌నగర్	697	609	250
శంషాబాద్	24	74	43
శంకర్‌పల్లి	367	343	212
తుక్కుగూడ	168	112	114
తుర్కయాంజాల్	363	1,627	1,620

కుంభమేళాకు వెళ్లివస్తూ.. ఏడుగురు దుర్మరణం

మొదటిపేజీ తరువాయి...

బస్సు నుజ్జునుజ్జయ్యింది. ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. బస్సులో ఇరుక్కుపోయిన మరో ఆరుగురిని స్థానికులు బయటకు తీసి జబల్‌పూర్ మెడికల్ కాలేజీకి తరలించి చికిత్స అందిస్తున్నారు. మినీ బస్సు వెనుక ఓ కారు కూడా ప్రమాదానికి గురైనప్పటికీ అందులో ఉన్న వారు సురక్షితంగా బయటపడినట్టు ఏఎస్పీ సూర్యకాంత్ శర్మ తెలిపారు.

నాచారంలో విషాదఛాయలు

ఈ ఘటన మృతులంతా నాచారంలోని రాఘవేంద్రనగర్, కార్తికేయ నగర్‌కు చెందినవారు. మంగళవారం తెల్లవారుజామునే బయలుదేరుతామని కుటుంబసభ్యులకు చెప్పారు. ఉదయాన్నే ప్రమాదవార్త తెలియడంతో రోదనలు మిన్నంటాయి. మృతుల్లో నవీన్, బాలకృష్ణ, సంతోష్, శశికాంత్, రవి, ఆనంద్ ఉన్నట్టు గుర్తించారు. మృతదేహాల తరలింపునకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించినట్టు మధ్యప్రదేశ్ సీఎం మోహన్‌యాదవ్ తెలిపారు. ఈ ఘటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణలో లోపాలు

- కొన్ని కులాలకు తీవ్ర అన్యాయం
- లోపాలు సవరించి న్యాయం చేయాలి
- సీఎం రేవంత్‌రెడ్డికి మందకృష్ణ విజ్ఞప్తి

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వర్గీకరణపై చర్చిస్తున్న మంద కృష్ణమాదిగ

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డితో మంగళవారం ఆయన భేటీ అయ్యారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణను చిత్తశుద్ధితో చేపట్టినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వానికి, సీఎంకు ఒక సోదరుడిగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వర్గీకరణలో పలు సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని కోరారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. అసెంబ్లీలో చర్చించి, క్యాబినెట్ సబ్ కమిటీ, న్యాయ కమిషన్లను నియమించి, నివేదికలపై క్యాబినెట్‌లో చర్చించి, అసెంబ్లీలో నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేశామని తెలిపారు. లోపాలు, అభ్యంతరాలను క్యాబినెట్ సబ్ కమిటీతోపాటు కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సీఎం సూచనల మేరకు ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డితో మందకృష్ణ చర్చించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్లలో కొన్ని లోపాలున్నాయని స్పష్టంచేశారు. కొన్ని కులాలకు అన్యాయం జరుగుతున్నదని పేర్కొన్నారు. ప్రధానంగా వెనుకబడిన మాదిగ కులానికి అన్యాయం జరిగిందని తెలిపారు. ‘గ్రూప్ బీ’కి కేటాయించిన రిజర్వేషన్లను 9 నుంచి 11 శాతానికి పెంచాలని కోరినట్టు వివరించారు. ఎక్కువ జనాభా ఉన్న నేతకానీలను మాలలున్న సీ గ్రూప్‌లో వేయడం వల్ల వారికి అన్యాయం జరిగే ప్రమాదం ఉన్నదని పేర్కొన్నారు. జనాభా తక్కువగా ఉన్న కొన్ని కులాలను మొదటి గ్రూప్‌లో చేర్చి ఒక శాతం రిజర్వేషన్ ఇచ్చారని, అదే సమయంలో ఎక్కువ మంది ఉన్న బేడ బుడగ జంగాలను అత్యధికంగా వెనుకబడిన ఏ గ్రూపులో వేశారని తెలిపారు. అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిన మాలలకు జనాభా నిష్పత్తి కంటే ఎక్కువ శాతం రిజర్వేషన్లు కేటాయించారని మండిపడ్డారు. వీటితోపాటు పలు అంశాలను సీఎంతోపాటు ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీకి వివరించినట్టు చెప్పారు.

మహిళా పోలీసులు 4,782 మందే

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర పోలీస్‌శాఖలో అన్ని విభాగాల్లో మొత్తం 76,292 మంది అధికారులు, సిబ్బంది ఉండగా, వీరిలో మహిళా అధికారులు, సిబ్బంది 4,782 మంది మాత్రమే ఉన్నారు. వీరిలో ఎస్పీ నుంచి డీజీ స్థాయి వరకు 67 మంది, కానిస్టేబుల్ నుంచి డీఎస్పీ స్థాయి వరకు 3,642 మంది, ఏఆర్‌లో 1,073 మంది ఉన్నారు. మరో 868 మంది హోంగార్డులుగా ఉన్నారు. సమాచార హక్కు కింద అడిగిన ప్రశ్నకు పోలీస్‌శాఖ ఈ మేరకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చినట్టు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి ఒక ప్రకటనలో వెల్లడించారు.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

పదవీవిరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులను నియోగించుటకు ఇండికేటివ్ నోటీస్

PUB/0146

వేకెన్సీ నోటీస్ నెం.01/2025
SCR/P-CON/Re-Engg. of Retd. State Govt. Officials for LA/2025

భూసేకరణ ఎక్కడ జరుగునో అక్కడ కాంట్రాక్చువల్ ప్రాతిపదికన చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/కన్‌స్ట్రక్షన్/ దక్షిణ మధ్య రైల్వే/ సికింద్రాబాద్ క్రింద రైల్వే ప్రాజెక్టులను సులభతరం చేయుటకు పదవీవిరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ అధికారుల(ఫారెస్ట్/ రెవెన్యూ)ను నియోగించుట.

ఉద్యోగం- కన్సల్టెంట్ (భూసేకరణ) ఖాళీల సంఖ్య: 04 (పొజిషన్స్)

పూర్తి చేసిన దరఖాస్తును ఎన్వలప్‌లో ఉంచి **డిప్యూటీ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ (నిర్మాణం), చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కార్యాలయం, నిర్మాణం, గ్రౌండ్ ఫ్లోర్, రైల్ నిర్మాణ్ నిలయం ప్రక్కన, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్-500071 (తెలంగాణ రాష్ట్రం)**కు పంపవలెను.

ఎన్వలప్‌పై ‘‘APPLICATION FOR THE POST OF with CONSULTANT (LAND ACQUISITION)’’/CONSTRUCTION’’ అని వ్రాసి పంపవలెను.

విద్యార్హత/ అర్హత, వయస్సు, పారితోషికం, నియామక కాలవ్యవధి, దరఖాస్తు నమూనా మరియు ఇతర వివరమైన నియమ నిబంధనల కొరకు www.scr.indianrailways.gov.inలో చూడండి.

A0190 — చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/ కన్‌స్ట్రక్షన్/ సికింద్రాబాద్

జాయింట్ వెంచర్లపై హౌసింగ్ బోర్డు కొరడా

- ఒప్పందాలు ఉల్లంఘించిన వెంచర్లపై చర్యలు
- రెండు సంస్థల నుంచి 18 ఎకరాలు స్వాధీనం
- భూముల ఆక్రమణపై చర్యలు: మంత్రి పొంగులేటి

హైదరాబాద్, ఫిబ్రవరి 11(నమస్తే తెలంగాణ): ఒప్పందాన్ని ఉల్లంఘించిన రెండు జాయింట్ వెంచర్ (జేవీ) కంపెనీల నుంచి 18 ఎకరాల భూములను స్వాధీనం చేసుకున్నట్టు హౌసింగ్ బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది. ఇందులో భాగంగా ఆర్బిట్రేషన్ అవార్డును అనుసరించి హైదరాబాద్ బండ్లగూడలోని ఇందు ఈస్టర్న్ ప్రావిన్స్ ప్రాజెక్ట్ లిమిటెడ్ నుంచి 10.41 ఎకరాలు, మధుకాన్ ప్రాజెక్ట్స్ నుంచి 7.32 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నది. గచ్చిబౌలి, కూకట్‌పల్లి ప్రాంతాల్లోయూనివర్సల్ డెవలపర్స్‌కు ఇచ్చిన పవర్ ఆఫ్ అటార్నీని సస్పెండ్ చేసినట్టు తెలిపింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ హౌసింగ్ బోర్డు 20 జాయింట్ వెంచర్ ప్రాజెక్టులను చేపట్టింది. ఇందులో 14 ప్రాజెక్టులు పూర్తికాగా మిగతాప్రాజెక్టులు కోర్టు కేసుల్లో ఉన్నాయి. ఆనాడే నిబంధనలను ఉల్లంఘించిన జాయింట్ వెంచర్ కంపెనీలు.. హౌసింగ్ బోర్డుకు చెల్లించాల్సిన వాటాను ఎగ్గొట్టాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ఏర్పాటు అనంతరం దక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అప్పట్లో జరిపిన భూ కేటాయింపులను కేసీఆర్ ప్రభుత్వం రద్దుచేసింది. తాజాగా గతంలో నిబంధనలను ఉల్లంఘించిన జాయింట్ వెంచర్ సంస్థల నుంచి హౌసింగ్ బోర్డు ఆర్బిట్రేషన్ ఆదేశాలకు అనుగుణంగా భూములను తిరిగి వెనక్కి తీసుకుంటున్నది. వివిధ ప్రాంతాల్లో ఉన్న ఖాళీ జాగాలకు ప్రహరీ నిర్మిస్తున్నది. జాయింట్ వెంచర్ ప్రాజెక్టుల ద్వారా హౌసింగ్ బోర్డుకు రావాల్సిన రూ.589 కోట్ల రెవెన్యూ వాటాలో ఇప్పటివరకు కేవలం రూ.45 కోట్లు మాత్రమే వసూలు చేయగలిగారు.

ఖాళీ స్థలాలకు జియో ట్యాగింగ్

హౌసింగ్ బోర్డు, దిల్‌కు సంబంధించిన ఖాళీ స్థలాలకు జియో ట్యాగింగ్ చేస్తున్నట్టు, 703 ఎకరాల ఖాళీ స్థలాలకు జీపీఆర్‌ఎస్ సర్వే పూర్తయినట్టు అధికారులు తెలిపారు. హౌసింగ్ బోర్డుకు చెందిన 410 ఎకరాల భూములకు రూ.10 కోట్లతో ప్రహరీ నిర్మాణం చేపట్టినట్టు, అలాగే దిల్‌కు సంబంధించిన 943.52 ఎకరాల భూములకు కూడా రూ.10 కోట్లతో ప్రహరీ నిర్మాణం ప్రక్రియ టెండర్ల దశలో ఉన్నట్టు హౌసింగ్ బోర్డు అధికారులు వివరించారు. హౌసింగ్ బోర్డు ఆధీనంలోని భూములను చట్టవిరుద్ధంగా ఆక్రమించిన వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వానికి సంబంధించిన స్థలాలు ఆక్రమణకు గురికాకుండా తమ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

కమ్యూనిటీ మీడియేషన్ వలంటీర్ల శిక్షణ శిబిరంలో పాల్గొన్న యాక్టింగ్ సీజే జస్టిస్ సుజోయ్‌పాల్

వివాహబంధాన్ని కాపాడండి

- మధ్యవర్తిత్వంతో దంపతులను ఏకం చేయండి
- కమ్యూనిటీ వలంటీర్లకు జస్టిస్ సుజోయ్‌పాల్ పిలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): వివాహ బంధాలు విచ్ఛిన్నం కాకుండా మధ్యవర్తిత్వంతో కాపాడాలని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ విజ్ఞప్తి చేశారు. మధ్యవర్తిత్వం ఒక వరమని, పాశుపతాస్త్రం లాంటి ఆ వరాన్ని అందిపుచ్చుకోవాలని కమ్యూనిటీ వలంటీర్లకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన హైదరాబాద్‌లో కమ్యూనిటీ మీడియేషన్ వలంటీర్ల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. స్వల్ప వివాదాలతో వచ్చిన దంపతులను మధ్యవర్తిత్వంతో ఒప్పించి ఏకం చేయాలని శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లకు సూచించారు. మళ్లీ ఆరేడు మాసాల్లో తిరిగి సమావేశమవుదామని, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై చర్చిద్దామని చెప్పారు. త్వరలో రాష్ట్రంలోని 33 జిల్లాలకు కమ్యూనిటీ సెంటర్లను విస్తరిస్తామని హైకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ మీడియేషన్ అండ్ ఆర్బిట్రేషన్ సెంటర్ గవర్నర్ల బోర్డు ప్రెసిడెంట్ జస్టిస్ కే లక్ష్మణ్ తెలిపారు. కార్మిక చట్టాల్లో మధ్యవర్తిత్వం జరపాల్సిన అవసరమున్నదని పేర్కొన్నారు. అనంతరం వలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

నెం. Y/C.e-Auction/HYB/2024-25, తేది: 11-02-2025

PUB/0145

హైదరాబాద్ డివిజన్ కమర్షియల్ ఎర్నింగ్ కాంట్రాక్టులు & NFR కాంట్రాక్టుల కొరకు ఇ-వేలాన్ని అమలు చేసింది. ఆ ప్రకారం, హైదరాబాద్ డివిజన్ దిగువ తెలిపిన కేటగిరీల కొరకు ఇ-వేలం ప్రక్రియ చేపట్టింది.

క్ర. సం.	కేటగిరి	క్యాటలాగ్ నెం.	వివరాలు	వేలం తేది	వేలం ప్రారంభ సమయం	వేలం ముగింపు సమయం
1	పార్కింగ్	HYB-PRKG-0030	05 స్టేషన్లు అనగా సిద్దిపేట్, మిర్జాపల్లి, అక్కన్నపేట్, గుండ్లపోచంపల్లి మరియు ఫలక్‌నుమా రైల్వే స్టేషన్ల వద్ద పార్కింగ్ లాట్లు ఇచ్చుట	18.02.25	11:00	12.10
2	PMBJK-HYB-MBNR-PMBJK-3-25-1	HYB-PMBJK-MBNR	ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు మరియు నిర్వహణ	20.02.25	11:00	11:30
3	పార్కింగ్	HYB-PRKG-0041	అల్వాల్ రైల్వే స్టేషన్ (వెస్ట్ సైడ్) వద్ద పార్కింగ్ లాట్ ఇచ్చుట	27.02.25	11:30	12:00

A0189 — సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్.

జేఈఈ మెయిన్స్‌లో నారాయణ రికార్డు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ) : జేఈఈ-2025 మెయిన్స్-1 ఫలితాలను మంగళవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థల విద్యార్థి బణిబ్రత మాజి(అప్లికేషన్ నంబర్ : 250310746461) 300 మార్కులకు 300 సాధించి ఆల్‌టైమ్ రికార్డు సృష్టించాడు. అంతేకాకుండా ఆయుష్ సింఘాల్(250310009213), కుషాగ్ర గుప్తా(250310034720), విషద్ జైన్(250310299968), శివిన్ వికాస్ (250310391420) 100 పర్సంటైల్ సాధించారు. దేశవ్యాప్తంగా 14 మంది 100 పర్సంటైల్ సాధించగా, వారిలో ఐదుగురు నారాయణ విద్యార్థులే ఉన్నట్టు విద్యాసంస్థల డైరెక్టర్లు సింధూరనారాయణ, శరణినారాయణ తెలిపారు. అలాగే 8 రాష్ట్రాల్లో స్టేట్ టాపర్స్‌గా నిలిచినట్టు చెప్పారు. వీరిలో ఎక్కువగా నారాయణ స్కూళ్లలో చదివిన వారే అని స్పష్టంచేశారు. ఇంతటి రికార్డు సాధించిన విద్యార్థులు, ప్రోత్సహించిన తల్లిదండ్రులు, అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

శ్రీచైతన్య సంచలనం..

జేఈఈ మెయిన్స్-1 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థలు సంచలనం సృష్టించాయి. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో అత్యధికంగా 42 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించారు. అలాగే మల్టిపుల్ సబ్జెక్టుల్లో 8 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించినట్టు విద్యా సంస్థల డైరెక్టర్ శ్రీమతి సుష్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సబ్జెక్టుల పర్సంటైల్‌లోనూ అత్యధికంగా 100 పర్సంటైల్ సాధించిన ఘనత శ్రీచైతన్యదే అని స్పష్టంచేశారు. ఇంతటి ఘనత సాధించిన తమ విద్యార్థులు, ప్రోత్సహించిన తల్లిదండ్రులు, అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. దేశంలోనే టాప్ ఫ్యాకల్టీ శిక్షణతోనే ఈ ఫలితాలు సాధ్యమైనట్టు వెల్లడించారు.

ఎస్సార్ విజయకేతనం..

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 11: జేఈఈ ఫలితాల్లో ఎస్సార్ విద్యాసంస్థల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్టు విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వల్లాల నాగసిద్ధార్థ(ఫిజిక్స్‌లో 99.97 పర్సంటైల్) సాధించి ఎస్సార్ కీర్తిప్రతిష్ఠను జాతీయస్థాయిలో నిలబెట్టినట్టు చెప్పారు. తాడిపర్తి తేజస్ ఉద్భవ్‌రెడ్డి(99.83), మారం రాజవర్ధిత్ రెడ్డి(99.81), దిడ్డి ప్రజ్వల్‌కుమార్ (99.77), యాద భరణిశంకర్ (99.77), చల్లా అన్విక(99.66), మేడ కార్తీక్(99.66), జోగు అభిరాం(99.60), కడారి సంజయ్ (99.58), చిన్ని కమలావర్ధన్(99.58)తో పాటు మొత్తం 25 మంది విద్యార్థులు 99 పర్సంటైల్ సాధించినట్టు వివరించారు. విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు, అధ్యాపకులు, డైరెక్టర్లకు అభినందనలు తెలిపారు.

పదోన్నతుల్లో అన్యాయం!

- సీనియర్లను పక్కనబెట్టి జూనియర్లకు ఇస్తున్న వైనం
- డీపీహెచ్ పరిధిలోని డిప్యూటీ సివిల్ సర్జన్ల ఆవేదన

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): వైద్యశాఖ పరిధిలోని డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగంలో సీనియర్లను కాదని జూనియర్లకు పదోన్నతులు కల్పిస్తున్నారని డిప్యూటీ సివిల్ సర్జన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా డీఎంహెచ్‌వోలుగా నియమించడంలో ఉన్నతాధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ ఎంబీబీఎస్ వైద్యులను డీఎంహెచ్‌వోలుగా నియమించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా, అమలు చేయడం లేదంటున్నారు. స్పెషాలిటీ ఆధారిత ప్రమాణాలను ప్రవేశపెట్టి సీనియర్ వైద్యుల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపిస్తున్నారు. దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న సివిల్ సర్జన్లను కాదని ఎస్పీఎం వంటి స్పెషలిస్ట్ సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు పదవులు కట్టబెడుతున్నారని పేర్కొంటున్నారు. వైద్యులు సివిల్ సర్జన్‌గా పదోన్నతికి 25 ఏండ్లు పడుతుందని, స్పెషలిస్టు సివిల్ సర్జన్లు ఐదారేండ్లలోపే డీఎంహెచ్‌వోలు అవుతున్నారని వాపోతున్నారు. ఈ వివక్షను వెంటనే నిలిపి పదోన్నతులు కల్పించాలని వైద్యశాఖ మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారు.

పట్టా భూములకు పరిహారం ఇవ్వాల్సిందే: హైకోర్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా వనపట్లలో కాలువ నిర్మాణం కోసం సేకరించిన భూములపై సర్వే నిర్వహించాలని, ఆ భూముల్లో పట్టా భూములు ఉంటే భూసేకరణ చట్టం ప్రకారం వాటి యజమానులకు పరిహారం హైకోర్టు తీర్పు చెప్పింది. ఈ ప్రక్రియను 3 నెలల్లోగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. వనపట్లలో కాలువ నిర్మాణంతో తమ భూములు కోల్పోయామని 2017లో పలువురు రైతులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు ఇటీవల విచారణ పూర్తిచేసి, ఈ తీర్పును వెలువరించింది.

మెట్రో విస్తరణ పనులను ఆపండి

హైకోర్టులో పిల్.. మార్చి 18న విచారణ

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ నుంచి శంషాబాద్ వరకు చేపట్టబోయే మెట్రో విస్తరణ పనులను ఆపాలని కోరుతూ యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ (ఏపీడబ్ల్యూఎఫ్) అధ్యక్షుడు మహమ్మద్ రహీం ఖాన్ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఈ పనుల వల్ల ఫలక్‌నుమా, చార్మినార్, పురానా హవేలి, దారులేపా, అజాఖాన్ ఆయేజెహ్రా, ఇమా మసీద్, మొగల్‌పురా టూంబ్స్ కట్టడాలకు ప్రమాదం వాటిల్లుతుందని పే ర్కొన్నారు. ప్రతివాదులుగా సీఎస్‌తోపాటు మున్సిపల్ ముఖ్య కార్యదర్శి, హెచ్‌ఎండీఏ కమిషనర్, భూసేకరణ అధికారి, మెట్రో ఎండీ, వక్ఫ్ బోర్డు సీఈవో ను చేర్చారు. ఈ వ్యాజ్యంపై మార్చి 18న విచారణ జరపనున్నట్టు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ యారా రేణుక ధర్మాసనం ప్రకటించింది.

భూదాన్ భూములపై నివేదికకు 4 వారాల గడువు ఇవ్వండి

హైకోర్టును కోరిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): భూదాన్ భూములపై సమగ్ర నివేదికను సమర్పించేందుకు 4 వారాల గడువు ఇవ్వాలని సీఎస్ శాంతికుమారి హైకోర్టును కోరారు. ఆ భూములపై భూదాన్ యజ్ఞ బోర్డు అధికారితో పాటు రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి ఇప్పటికే విచారణ ప్రారంభించినట్టు తెలిపారు. ఈ మేరకు హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి మంగళవారం విచారణ చేపట్టారు. భూదాన్ భూములపై నివేదిక సమర్పించాలని, లేనిపక్షంలో వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని గతంలోనే కోర్టు ఆదేశించిన నేపథ్యంలో భూదాన్ యజ్ఞ బోర్డు విచారణ నివేదికను సమర్పించేందుకు గడువు కావాలని కోరారు. వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిని ఆమోదించిన జడ్జి.. తదుపరి విచారణను మార్చి 10కి వాయిదా వేశారు.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ప్రొఫార్మా 10-1
బహిరంగ ప్రకటన

PUB/0147

దిగువ సూచించిన సెక్షన్‌లో పూర్తి చేయబడిన సెక్షన్ పైగల రైల్వే లైన్లు మరియు ఆవరణలను వినియోగించు వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది:

సెక్షన్: సికింద్రాబాద్: కాజీపేట్ -విజయవాడ సెక్షన్ మధ్య విద్యుదీకరణతో కొత్త BG మూడవ లైన్ నిర్మాణం- దక్షిణ మధ్య రైల్వేలో ప్రయాణీకుల పబ్లిక్ రవాణా కొరకు కి.మీ. 438.226 నుండి కి.మీ. 463.257 వరకు మహబూబాబాద్ (MABD) మరియు డోర్నకల్ జంక్షన్ (DKJ) స్టేషన్ల మధ్య విద్యుదీకరణతో కొత్త BG మూడవ లైన్ ప్రారంభంకు సంబంధించి.

దక్షిణ మధ్య రైల్వేలో మహబూబాబాద్ (MABD) మరియు డోర్నకల్ జంక్షన్ (DKJ) స్టేషన్ల OHE లొకేషన్ 438/C6 (km/Ch: 438/260.20) నుండి 463/C7 (km/Ch: 463/302.40m) వరకు మహబూబాబాద్ (MABD) మరియు డోర్నకల్ జంక్షన్ (DKJ) స్టేషన్ల మధ్య విద్యుదీకరణతో కొత్త BG మూడవ లైన్, 25000 ఓల్ట్, 50Hz, a.c. ఓవర్‌హెడ్ ట్రాక్షన్ వైర్లలో తేది: **10-03-2025**న లేదా ఆ తర్వాత విద్యుత్ సరఫరా జరుగును. సదరు తేదీన మరియు సదరు తేది నుండి అన్ని వేళలా ఓవర్‌హెడ్ ట్రాక్షన్ లైన్లలో విద్యుత్ సరఫరా జరుగుతున్నట్టుగా పరిగణించబడును మరియు అనధీకృత వ్యక్తి ఎవరూ సదరు ఓవర్ హెడ్ లైన్ సమీపంలో పని చేయరాదు లేదా సమీపించరాదు.

ప్రొఫార్మా 10-2
(ACTM Para 21020, Vol II, Part I : Correction Slip No. 32, Dated 09-10-2020)
ac 25kV ట్రాక్షన్ ప్రారంభం
‘‘రహదారి వినియోగదారులకు హెచ్చరిక’’

దిగువ సూచించిన సెక్షన్‌లో 25KV AC ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ప్రారంభానికి సంబంధించి ప్రజలకు సమాచారమిచ్చు నిమిత్తం ఈ విధంగా ప్రకటించడమైనది:

సెక్షన్: సికింద్రాబాద్: కాజీపేట్ -విజయవాడ సెక్షన్ మధ్య విద్యుదీకరణతో కొత్త BG మూడవ లైన్ నిర్మాణం- దక్షిణ మధ్య రైల్వేలో ప్రయాణీకుల పబ్లిక్ రవాణా కొరకు కి.మీ. 438.226 నుండి కి.మీ. 463.257 వరకు మహబూబాబాద్ (MABD) మరియు డోర్నకల్ జంక్షన్ (DKJ) స్టేషన్ల మధ్య విద్యుదీకరణతో కొత్త BG మూడవ లైన్ ప్రారంభంకు సంబంధించి.

దక్షిణ మధ్య రైల్వేలో మహబూబాబాద్ (MABD) మరియు డోర్నకల్ జంక్షన్ (DKJ) స్టేషన్ల OHE లొకేషన్ 438/C6 (km/Ch: 438/260.20) నుండి 463/C7 (km/Ch: 463/302.40m) వరకు మహబూబాబాద్ (MABD) మరియు డోర్నకల్ జంక్షన్ (DKJ) స్టేషన్ల మధ్య విద్యుదీకరణతో కొత్త BG మూడవ లైన్ లైవ్ ట్రాక్షన్ వైర్ ప్రమాదకర సమీపానికి వెళ్లకుండా అత్యధిక ఎత్తుగల లోడ్స్‌తో వెళ్ళు వాహనములను నివారించు నిమిత్తం **రోడ్ లెవల్‌కు ఎగువన 4.78m స్పష్టమైన గరిష్ఠ ఎత్తుతో అన్ని లెవల్ క్రాసింగ్స్ వద్ద హైట్‌గేజ్‌లు స్థాపించబడినవి.** లోడ్‌తో వెళ్లు వాహనముల యొక్క కార్యార్థం కొరకు పైన నిర్దిష్టపరచిన ఎత్తుని గమనించవలసిందిగా మరియు రహదారి వాహనములనందు తీసుకెళ్లు లోడ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ హైట్ గేజ్‌లను అతిక్రమించరాదని ప్రజలకు ఇందుమూలంగా ప్రకటించడమైనది. అత్యధిక ఎత్తుతో కూడిన లోడ్‌తో వెళ్లు వాహనములకు సంభవించే ప్రమాదాలు దిగువ విధంగా ఉంటాయి:

i) హైట్‌గేజ్‌కు ప్రమాదం మరియు తదుపరి రహదారికి మరియు అలాగే రైల్వే లైన్‌కు అవరోధం కలుగుతుంది.
ii) వాహనములపై తీసుకెళ్లు సామాగ్రికి లేదా పరికరాలకు లేదా వాహనములకు సైతం ప్రమాదం సంభవించవచ్చును.
iii) కండక్టర్లను తాకుట లేదా వాటి యొక్క ప్రమాదకర సమీపానికి వెళ్లు కారణంగా అగ్ని ప్రమాదం సంభవించవచ్చును మరియు ప్రాణాంతకం కావచ్చును.

A0191 — డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/కన్‌స్ట్రక్షన్/ సికింద్రాబాద్